

మైనార్టీలకు ఉచిత ఎపి టెట్ శిక్షణ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో మైనార్టీ అభ్యర్థులకు 'శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్' తరపున ఉచిత టెట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ బి.దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 45 రోజుల పాటు టెట్ కోచింగ్ ఇస్తామని పేర్కొన్నారు. ఇది కేవలం 100 మందికి మాత్రమే పరిమితమని తెలిపారు. వెంటనే 'శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్'ను సంప్రదించి మీ పేరుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అవకాశాన్ని ఉమ్మడి కడప జిల్లాలోని మైనార్టీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకో వచ్చున్నారు. కోచింగ్ ఆగస్టు ఒకటి నుంచి ప్రారంభమవు తుందని డైరెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9346634795, 9014803964లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

పసుపు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

పసుపు పంటలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి ఎ. నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల లోని రసూల్‌పల్లి రైతు సేవా కేంద్ర పరిధిలో సాగవుతున్న పత్తి పంటను పరిశీలించారు. పత్తి పంటలో తెల్లదోమ నివారణ, మెగ్నీషియం లోపా లను గుర్తించారు. తెల్ల దోమ నివారణకు పసుపు రంగు జిగురు ఎకరానికి 8 నుంచి 10 పెట్టు కోవాలన్నారు. ఇమిడా క్లోపిడ్ మందును 0.4 మిల్లీ లీటరు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. లేదా ఎసిటామిప్రిడ్ మందును 0.2 గ్రాముకు ఒకలీటర్ నీటితో కలిపి పిచికారి చేయా లని సూచించారు. మెగ్నీషియం లోపానికి మెగ్నీ షియం సల్ఫేట్ 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. అంతేకాకుండా పత్తి పంటను ఆశించే పురుగులను క్రమబద్ధీక రించేందుకు పత్తి పంటలో అక్కడక్కడా కొన్ని పక్షిస్థావరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.



రైతులకు సూచనలు సలహాలిస్తున్న వ్యవసాయశాఖ జెడి నాగేశ్వరరావు

ఇందులో భాగంగా ఎపిసిఎన్‌ఎఫ్ వారు వేప కషాయం తయారు చేయు విధానాన్ని వివరిం చారు. అనంతరం ఆయన పసుపు పంటను పరిశీ లించారు. పంటలో తెగులు, సస్యరక్షణ చర్యలో భాగంగా సాఫ్ అనే మందును లేదా బ్లైటాక్స్ మందును, 19:19:19 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.ఈశ్వర్ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా చర్యల ఆంక్షలను
కఠినతరం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

ప్రజల ప్రాణ భద్రత కోసం చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్ హాలులో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్‌తోపాటు ఎస్‌పి హర్ష వర్ధన్‌రాజు, జెసి అదితి సింగ్, కమిటీ మెంబర్ కన్వీనర్ డిటిసి మీరా ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కఠినతరం చేయాలని ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయా లన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠిన తరం చేయాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడైనా ప్రమాదాలు సంభవిస్తే సహించేది లేదని, సంబంధిత ఇంజనీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. మలుపుల వద్ద బారికెడ్లు, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందు పరచా లన్నారు. బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్‌లో వచ్చే డ్రైవర్ల సౌకర్యార్థం అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశిం చారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుం డా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరి హద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాల న్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగ స్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయా లన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిని ఎవరు గమనించినా అలాంటి వారి వాహనం నెంబరు కనిపించేలా ఫొటో తీసుకుని సిటిజన్ పోలీసింగ్ వాట్సప్ నెంబర్ : 954 2800800కు కంప్లయింట్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, కూడా విసి వై.ఓ. నందన్, పిఆర్ ఎస్‌ఇ శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అండ్‌బి ఎస్‌ఇ. ప్రభాకర్‌రెడ్డి, ఎన్ హెచ్‌ఎఐ పీడి వేణుగోపాల్, ఆర్‌అండ్‌బి (ఎన్ హెచ్ డివిజన్) ఇఇ విజయ్ భాస్కర్‌రెడ్డి, డిఎం హెచ్ఓ డాక్టర్ నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలి



ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి)కడప, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వారి సంయుక్త ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదం ముసుగులో కాశ్మీర్‌ను కబలించేందుకు పాక్ చేసిన కుటిల ప్రయత్నాలను ఎదుర్కొని భారత సైన్యం సాధించిన విజయాన్ని కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం దేశ పౌరులు అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ కాశ్మీర్‌లోని డ్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్గిల్ యుద్ధంలో 527 మంది సైనికులు అశువులు బాసారని, వారి ప్రాణత్యాగం ఫలితంగానే పాకిస్తాన్ పై భారతదేశం విజయం సాధించిందని అన్నారు. ఎన్‌సిసి అధికారి డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం సైనికుల నిరంతర దేశ రక్షణ సేవ అని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన పెరేడ్ ఇన్‌స్పెక్టర్ సిఎల్ రెడ్డి, కొండారెడ్డి, బస్ నెట్, డాక్టర్ ఇంద్రజిత్ సింగ్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లీల వర్ధిని, రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ సురేష్, విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడేట్లు పాల్గొన్నారు. **కెఎల్‌ఎం కళాశాలలో**

కడప అర్బన్ : కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం కెఎల్‌ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అమర జవాన్లకు సెల్యూట్ చేశారు. అశువులు బాసిన 527 మంది వీర జవాన్లకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం పట్ల కళాశాల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి.రత్నమ్మ,కెఎస్ ఆర్ ఎం అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్ అభినందించారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కార్గిల్ దివస్ సందర్భంగా ర్యాలీని కళాశాల కరస్పాండెంట్ అర్కాట వేముల హరి నారాయణ ప్రారంభించారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నినాదాలతో ర్యాలీగా కళాశాల ప్రాంగణం నుంచి శివాలయం సర్కిల్ వరకు నిర్వహించారు కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్,ఏవో సలీం ,ప్రిన్సిపల్ ముస్తఫా, మౌనయ్య, ఎన్‌సిసి ఇన్‌స్ట్రక్టర్ దావీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ ఉన్నత స్థాయికి ఎదగాలి : ఆర్‌జెడి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రతి విద్యార్థీ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వేంపల్లె ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఆర్‌జెడి రవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాలలో తన సొంత ఖర్చు రూ. 35 వేలతో సుమారు 125 మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్దూ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఉచితంగా యూనిఫాంతో పాటు నోటు పుస్తకాలు కూడ పంపిణీ చేసినట్లు చెప్పారు. విద్యార్థులు సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నూతనంగా నిర్మించిన కళాశాల కార్పొరేట్ కళాశాల కంటే అద్భుతంగా ఉందని చెప్పారు. నాణ్యత గల విద్యను అందించేందుకు అధ్యాపకులు కూడా కళాశాలలో ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులు అధ్యాపకులు చెప్పిన విషయాలను తరగతి గదిలోనే ఎప్పటికప్పుడూ నేర్చుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థిలో క్రమ శిక్షణగా ఉంటేనే ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశాలు ఉంటాయన్నారు.



విద్యార్థినికి దుస్తులు, నోట్‌బుక్‌లు అందజేస్తున్న ఆర్‌జెడి, ఆర్ఐఒ

అనంతరం విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐఒ వెంకట సుబ్బయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ప్రత్యేక సిఎస్ సిసోడియా

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో
ప్రత్యేక సిఎస్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి. సిసోడియా జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లాలో పర్యటన ముగించుకుని విజయవాడ వెళుతూ మార్గమధ్యంలో కడపలోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జిల్లా కార్యాలయంలో పలు రకాల ఫైళ్లను కలెక్టర్, జెసిలతో కలిసి పరిశీలి ంచారు. ఎక్కడా సమస్యలు రాకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వర్తించాలాని జిల్లా రిజిస్ట్రార్‌కు సూచించారు. ఆయన వెంట స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జిల్లా అధికారి పి.వి.ఎన్ బాబు, అర్బన్ శాఖ సబ్ రిజిస్ట్రార్లు వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి ఉన్నారు. అంతకుముందు కడప కలెక్టర్‌లో సిసోడియాకు కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎస్‌పి హర్షవర్ధన్ రాజు, జెసి అదితి సింగ్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ తో కలిసి జిల్లాలో పరిస్థిలను అడిగి తెలుసుకున్నారు.

గండిక్షేత్రంలో సినిమా సందడి

ప్రజాశక్తి-చక్రాయపేట : గండిక్షేత్రంలో మినీ టీవీ క్రియేషన్, ఎస్ జె ట్యూన్స్ ప్రొడక్షన్‌లో శుక్రవారం నూతన సినిమా ప్రారంభోత్సవం నిర్వహించారు. తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అజుగుట్ట రవితేజ క్లాప్ కొట్టారు. టిడిపి యువనేత సానే రాహుల్ కెమెరా ఆన్ చేసి చిత్రాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో వారితో పాటు మిగిలిన యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో మొదటి సారిగా సినిమా షూటింగ్ చేయడంతో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భారీ జనసందోహం మధ్య సినిమా షూటింగ్ జరిగింది. కథ దర్శ కులు పగడాల సిద్ధు, కో-డైరెక్టర్ శేఖర్ సలాది, హీరో ఆర్య బన్నీ, హీరోయిన్ తేజస్విని ,మాజీ చైర్మన్ వెంకటస్వామి పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా ఉండాలి

ప్రజాశక్తి-కాశినాయన : పాఠశాలలో రికార్డులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంఇఒ నిర్మల పేర్కొన్నారు. మండల పరిధిలోని వరికుంట్ల గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనాలు ఎలా ఉన్నాయని విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో రికార్డులను తనిఖీ చేశారు. ఇంటర్, 8వ తరగతి క్లాస్ రూమ్‌లోకి వెళ్లి ఉపాధ్యాయులు విద్యను ఎలా బోధి స్తున్నారని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని కూడా ఆమె గమ నించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు మిద్దెల గ్రామంలోని హెచ్‌డబ్ల్యు పాఠశాలను సందర్శించారు.

అతివేగం ప్రమాదాలకు దారితీస్తుంది

ప్రజాశక్తి - పులివెందుల రూరల్ : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, బైక్ నడిపే వారు హెల్మెట్ తప్పక ధరిం చాలని పులివెందుల ట్రాఫిక్ సిఐ సురేష్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం పట్టణంలో ఉన్న లయోలా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి, హెల్మెట్ ధరించడంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ యువత ఎక్కువ శాతం ప్రమాదాలకు గురవు తున్నారని, బైకు రైడర్లు, పిల్లాస్ రైడర్లు హెల్మెట్ పెట్టుకోకపోవడం, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ పెట్టుకోక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. చాలామంది తక్కువ దూరమే కదా అని హెల్మెట్ ఉన్నా పెట్టుకోకుండా నిర్లక్ష్యం చేస్తుంటారని, అలా చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. ఇంటి నుంచే హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

ర్యాగింగ్ చట్టరీత్యా నేరం : జడ్జి

ప్రజాశక్తి - కడప : ర్యాగింగ్‌కు పాల్పడడం, ప్రోత్సహించడం చేస్తే చట్టరీత్యా నేరం అవుతుందని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆజాద్ నగర్‌లో ఉన్న అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్, హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై అవగాహన, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్సా పథకం- 2015ను వివరించారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు రిజిస్టర్ మెడికల్ వైద్యాధికారే సంప్రదించాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ ప్రకారం డ్రగ్స్ వాడాలి, డ్రగ్స్ మోతాదుకు మించి వాడడం హానికరం అవుతుందన్నారు. డ్రగ్స్ విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలి చెప్పారు. ర్యాగింగ్‌లో సీనియర్ విద్యార్థులు కొత్తగా ప్రవేశించిన లేదా జూనియర్ విద్యార్థులను అవ మానించడం లేదా వేధించడం వంటివి ఉంటాయి అన్నారు. లైంగిక వేధిం పులు, స్వలింగ సంపర్క దాడులు, బట్టలు విప్పడం, బలవంతంగా అశ్లీలమైన, అశ్లీల చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని వివరించారు. నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కడప డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జి. మాధవి, అడిషనల్ డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఎస్. రవిబాబు, అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్లు, పారా లీగల్ వాలంటరీలు జయ శ్రీనివాసరావు, మాధవి లత, ఈశ్వరయ్య, సుబ్బయ్య, అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎన్‌జిఒలు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జడ్జి బాబా ఫక్రుద్దీన్

సిఎం కృషితోనే రాష్ట్రానికి అధిక నిధులు

ప్రజాశక్తి- కడప అర్బన్

కేంద్ర బడ్జెట్ లో రూ.15 వేల కోట్లు కేటాయించి రాష్ట్రానికి సముచిత స్థానాన్ని కల్పించడంతోపాటు చంద్రన్న సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులెడుతుందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పరిపాలనలో అధోగతి పాలైన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చాణుక్యతతో గాడిన పడుతుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్ష, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం కూడా చంద్రబాబు సాధించిన విజయమన్నారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాలు అయిన రాయలసీమ, ఉత్తరాంధ్ర కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. వైజాగ్-చెన్నై ప్రత్యేక కారిడార్‌కు నిధులు మంజూరు చేయడం, రహదారులు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం, కేంద్రం నుంచి నిధులు విడుదల చేయడానికి ఎన్‌డిఎ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఆంధ్ర రాష్ట్రానికి శుభపరిణామం అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకాకుళం, వెస్ట్ గోదావరి, విశాఖపట్నం జట్లు విజయం

ప్రజాశక్తి - కడప

ఎసిఎ అండర్ - 19 గ్రూప్ బి అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో తొలి రౌండు మ్యాచ్‌లలో నెల్లూరు జట్టుపై 19 పరుగుల తేడాతో శ్రీకాకుళం జట్టు విజయం సాధించింది. కడప జట్టుపై 4 వికెట్ల తేడాతో వెస్ట్ గోదావరి జట్టు విజయం సాధించింది. వేరొక మ్యాచ్ లో చిత్తూరు జట్టుపై 7 వికెట్ల తేడాతో విశాఖపట్నం జట్టు విజయం సాధించింది.

కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన మ్యాచ్‌లో నెల్లూరు జట్టుపై ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో శ్రీకాకుళం జట్టు ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు జట్టు 119 పరుగులు చేసింది. శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 407 పరుగులు చేసింది. 6 వికెట్ల నష్టానికి 220 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 58.5 ఓవర్లలో 269 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయి ఓటమి చవిచూసింది. ఆ జట్టులోని అర్జున్ 75, కారుణ్య ప్రసాద్ 43 పరుగులు చేశారు. శ్రీకాకుళం జట్టులోని జున్నారావు అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. సిద్ధు విగ్నేష్ 2 వికెట్లు తీసుకున్నాడు.

వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో కడప జట్టుపై 4 వికెట్ల తేడాతో వెస్ట్ గోదావరి జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో కడప జట్టు 215 పరుగులు చేసింది. వెస్ట్ గోదావరి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 9 టికెట్లు నష్టానికి 306 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించి 119 ఓవర్లలో 317 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని ప్రణీత్ పవన్ 92 పరుగులు చేశాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు 61.2 ఓవర్లలో 177 పరుగులు చేసి అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని ప్రణవ్ రెడ్డి 40, గురు చరణ్ 36 పరుగులు చేశారు. వెస్ట్ గోదావరి జట్టులోని మెహబూబ్ 3, సాయిర్ 3 వికెట్లు తీసుకున్నారు. దీంతో 76 పరుగుల విజయ లక్ష్యాన్ని కడప జట్టు వెస్ట్ గోదావరి జట్టు ముందు ఉంచింది. అనంతరం 76 పరుగుల విజయ లక్ష్యంతో రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్ట్ గోదావరి జట్టు 20.3 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసి 4 తేడాతో విజయం సాధించింది. కడప జట్టులోని ధీరజ్ కుమార్ రెడ్డి 3 వికెట్లు తీసుకున్నాడు.



విజయం సాధించిన శ్రీకాకుళం జట్టు

కెఆర్‌ఆర్‌ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టుపై 7 వికెట్ల తేడాతో విశాఖపట్నం జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్ లో చిత్తూరు జట్టు 286 పరుగులు చేసింది. విశాఖపట్నం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 391 పరుగులు చేసింది. 2 వికెట్ల నష్టానికి 65 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 77.5 ఓవర్లలో 330 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని లోహిత్ లక్ష్మీనారాయణ 128 పరుగులు (నాటౌట్), వరుణ్ 56 పరుగులు చేశారు. విశాఖపట్నం జట్టులోని పి.డి. రచిత్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు 26.0 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ జట్టులోని హృతిక్ వర్మ 113 పరుగులు చేశాడు.

తహశీల్దార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - చక్రాయపేట : స్థానిక తహశీల్దార్ బెన్ని రాజు బదిలీపై వెళ్తున్న సంధర్బంగా టిడిపిమండల ఇన్‌ఛార్జి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువా, పూలమాలతో సన్మానించి ఆయన చేసిన సేవలును కొనియాడారు. కార్యక్రమంలో చక్రాయపేట మండల తెలుగుదేశం నాయకులు, చంద్ర, అశోక్, శంకర్ రెడ్డి, రామంజుల రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రమణ రెడ్డి, పరమేశ్వర, అమరనాథ్, యోగేశ్వర రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, తారక, సుదర్శన్, పాల్గొన్నారు.

రసం పీల్చే పురుగు నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ముద్దనూరు : పత్తి పంటలో రసం పీల్చే పురుగు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని కె.తిమ్మాపురం గ్రామంలో ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పత్తి,కొర్ర పంటలను శుక్రవారం ఎఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో రసం పీల్చేపురుగుల ఉధృతి వ్యాప్తి చెందకుండా నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. మోనో క్రోటోపాస్ 1.6 ఎమ్ ఎల్ మందు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ప్రత్తి పంట విత్తిన 20 -30 రోజులకు, 50 కిలోల యూరియా, 15కిలోల పోటాష్ ఎరువులను భూమిలో సరిపడినంత తేమ ఉన్నప్పుడు గొర్రుతో తిప్పాలని తెలిపారు.

అనాథ పిల్లలకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ఉన్నతాధికారులు స్పందించి రాజా ఫౌండేషన్‌లోని అనాథ పిల్లలకు న్యాయం చేయాలని రాజా ఫౌండేషన్ మాజీ చైర్మన్ రాధా కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రొద్దుటూరు, మైలవరంలోని రాజా ఫౌండేషన్‌కు చెందిన అనాథలకు న్యాయం చేయాలన్నారు. రాజా ఫౌండేషన్ అధినేత కీ.శే. రాజారెడ్డి కొంతమంది అనాథ పిల్లల విద్యాభ్యాసం, పోషణ చూసేవారని చెప్పారు. చౌడూరులో పూజ ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించి ఎంతోమంది అనాథలకు విద్యాభ్యాసాన్ని అందించారన్నారు. దురదృష్టవశాత్తు రాజారెడ్డి మరణంతో అనాథ పిల్లలకు ఆసరా కరువైందన్నారు రాజారెడ్డి ఫౌండేషన్ ట్రస్టును అనాథ అయిన తనను చైర్మన్‌గా నియమించారన్నారు. కానీ తమకు ఒక అండగా ఉంటుందని రాజా ఫౌండేషన్‌కు చెందిన సర్వ ఆస్తులను చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ కు అప్పజె ప్పమన్నారు. కానీ ట్రస్ట్ చైర్మన్, కార్యదర్శులు అనాథ పిల్లలకు సక్రమంగా పోషణ మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఆరోపించారు. అనాథ పిల్లలకు ఎందుకు సక్రమంగా ఆహారం తదితర సదుపాయాలు కల్పించలేదని నిలదీయగా తమను దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి దిగి బెదిరింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. తమపై రూ. 40 లక్షలు కాజేశారని, దీనిపై ప్రొద్దు టూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదు చేశారని పేర్కొన్నారు. విషయంపై ఉన్నతాధికారులు స్పందించి అనాథ పిల్లలకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో రాజా ఫౌండేషన్ సభ్యులు కిరణ్మయి, అనసూయ పాల్గొన్నారు.

పెన్షన్ విధుల నుంచి ఎఎన్ఎంలను తప్పించాలి

ప్రజాశక్తి - చాపాడు : వ్యాక్సిన్, సాధారణ వైద్య ఆరోగ్య కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఎఎన్ఎంలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నుంచి వెసలు బాటు కల్పించాలని సచివాలయ ఎఎన్ఎంలు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సచివాలయాల ఎఎన్ఎంలు ఎంపిడిఓ రహంతుల్లయ్యను కోరారు. ప్రస్తుతం బిసిజి వ్యాక్సిన్ వేయాల్సి ఉందన్నారు. గ్రామాలలో డయేరియా జ్వరాలు వస్తు న్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలను దృష్టిలో ఉంచుకొని పెన్షన్ల విధుల నుంచి వెసులుబాటు కల్పించాలని కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని, వారి ఆదేశానుసారం పెన్షన్ విధులు ఏర్పాటు చేస్తామని ఎంపిడిఓ తెలిపారు.



ఒంగోలు ట్రిపుల్‌ఐటిలో అడ్మిషన్లు పొందుతున్న విద్యార్థులు

ట్రిపుల్‌ఐటిలో ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జియుకెటి పరిధిలోని ట్రిపుల్ ఐటీలో నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియ శుక్రవారం నాటికి ముగిసింది. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి క్యాంపస్ లోని సెంట్రల్ లైబ్రరీలో ఒంగోలు క్యాంపస్‌కు సంబంధించి 1035 సీట్లకు గాను 793 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందినట్లు అడ్మిషన్ల కన్వీనర్ అమరేంద్ర సంద్రా తెలిపారు. స్పెషల్ కేటగిరికి సంబంధించిన ఎన్‌సిసి, స్పోర్ట్స్, వికలాంగులకు సంబంధించిన కోటాను సంబంధిత అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే జాబితాను విడుదల చేస్తారని చెప్పారు. అయా ట్రిపుల్ ఐటీల్లో మిగిలి పోయిన సీట్ల భర్తీ కోసం రెండవ విడతలో జాబితా విడుదల చేసి అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టనున్నామని చెప్పారు. అడ్మిషన్ల ప్రక్రియను విజయవంతంగా చేసేందుకు కృషి చేసిన ట్రిపుల్ ఐటి అధ్యాపకులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్లు కుమార స్వామి గుప్తా, భాస్కర్ పటేల్, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, ఒంగోలు క్యాంపస్ డీన్ రూపేష్ కుమార్, రోజర్ బిన్నీ, పిఆర్‌ఓ తిరుపతి రెడ్డి, చంద్రారెడ్డిలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా శాకంబరి అలంకారం

ప్రజాశక్తి - మైదుకూరు

ఆషాఢ మాసం సందర్భంగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ పార్వతీ దేవి అమ్మవారికి శుక్రవారం ఆషాఢ మాసం సందర్భంగా శాకంబరీదేవి అలంకారం నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీదేవి శాకంబరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక మహిళలు అమ్మవారికి ఒడి, సారెతో ఒడిబియ్యం పోశారు. మాధవరాయ స్వామి ఆలయ యూత్ సభ్యులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. **చాపాడు..** మండలం పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం భద్రకాళి అమ్మవారిని శాకంబరి అలంకరణలో ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా కూరగాయలు, పండ్లతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఇతర ప్రాంతాల నుండి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో అల్లాడుపల్లెకు చేరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను కించపరచడం దారుణం

ప్రజాశక్తి - గోపవరం

తెలంగాణ రాష్ట్ర ఐఎఎస్ అధికారి, ఫైనాన్స్ కమిషనర్ స్మిత సబర్వాల్ విభిన్న ప్రతిభావంతులను కించపరిచేలా మాట్లాడడం సబబు కాదని విభిన్న ప్రతిభావంతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐండ్ల ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం మైదుకూరు రోడ్డులోని విభిన్న ప్రతిభావంతుల సంఘం భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు రిజర్వేషన్లు అవసరమా అని ఎంతవరకు కరెక్టు అని ప్రశ్నించారు. ఆమె చేసిన వ్యాఖ్యలు విభిన్న ప్రతిభావంతుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే ఆమె వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బద్వేల్ ఏరియా అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, గౌరవ సలహాదారులు గంగనపల్లి మురళి, మరియు కోశాధికారి మునీంద్ర, సభ్యులు గడ్డం దేవా పాల్గొన్నారు.



వరి విత్తనాలు చల్లుతున్న రైతు

జోరుగా వరి నారు సాగు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో కుందూ,పెన్నా నది పరివాహక గ్రామాలతో పాటు బోరుబావుల కింద ఖరీఫ్‌లో వరి పంట సాగుకు రైతులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వరి నారు కయలు తయారు చేస్తూ, విత్తనాలు చల్లుతున్నారు. గాలి అధికంగా వీస్తుండడంతో వరి నారు వేసిన తరువాత ఇసుక చల్లుతున్నారు. గత ఏడాది కేసి కాలువకు నీరు విడుదల కాకపోవడంతో ఖరీఫ్‌లో మండల పరిధిలో 5 వేల ఎకరాల్లో మాత్రమే వరి పంట సాగైంది. సాగు తగ్గడంతో వరి ధాన్యం ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. రైతులు గతంలో ఏన్నడూ లేనివిధంగా లబ్ది పొందారు. ఈ ఏడాది ఇప్పటికే వరి నారు సాగు చేసి దుక్కిళ్ళు చేపడుతున్నారు. ప్రస్తుతం మండల పరిధిలో నాగులపల్లె ,చాపాడు, సీతారామపురం, అనంతపురం రాజు వారి పేట, అయ్యవారిపల్లె, తిమ్మాయపల్లె తదితర గ్రామాల పరిధిలో వరి పంట సాగుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఉల్లి పంటను పరిశీలించిన శాస్త్రవేతలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నియోజకవర్గంలోని తొండూరు మండల పరిధి, బూచుపల్లి భద్రంపల్లి గ్రామాల్లో శుక్రవారం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం నుంచి ప్రధాన శాస్త్రవేత ఠాగూర్ నాయక్, జిల్లా ఉద్యనా అధికారి సుభాషిణి గ్రామంల్లోని ఉల్లి పంటలను పరిశీలించారు. గత నెలలో కొన్ని ప్రయివేట్ కంపెనీ నుంచి తెచ్చుకున్న ఉల్లి విత్తనాలు నకిలీవని తెలండంతో శాస్త్రవేతలు పరిశీలించారు. వారి వద్ద శాంపిల్ విత్తనాలు తీసుకోని ల్యాబ్‌లో పరిక్షిస్తామని తెలిపారు. రైతులు కూడా సాధ్యమైనంత మేరకు ఉల్లి విత్తనాలను ఎత్తు మడులు చేసుకొని ఉల్లి పంట ఏర్పాటు చేయనుకోవాలని తెలిపారు. అధికారులు సిఫారసుల మేరకు తెలిపిన ఎరువులు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన వ్యవసాయ శాఖ అధికారి మల్లేశ్వరరెడ్డి, తొండూరు వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పిఆర్‌టియులో చేరిక

ప్రజాశక్తి - కడప అర్బన్

చింతకొమ్మదిన్నె మండలంలో రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి విశ్వనాథ్ రెడ్డి, మోపురి వెంకట శివారెడ్డి ఆధ్వర్యం వివిధ హోదాలలో పనిచేస్తున్న పలువురు నాయకులు పిఆర్‌టియులో చేరారు. ఎం.వి. కృష్ణ ప్రసాద్, కె. రామాంజినేయరెడ్డి, కార్యకర్తలు చేరిన వారిలో ఉన్నారు. వీరిని పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిట్ట క్రిష్ణయ్య, గిరి ప్రసాద్ రెడ్డి, ఉత్తరాంధ్ర మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సమక్షంలో చేరారు. జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల సాధన కోసం అందరం కలిసి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సి కె దిన్నె మండల అధ్యక్షుడు కుంచా.శ్రీనివాసులు, చంద్ర శేఖర్ రెడ్డి, దాక్షం శ్రీనివాసులు, అగిరప్ప యాదవ్, అజీమ్, కరంతుల్ల, సమద్,చిట్టిబాబు, రమణ యాదవ్,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



పిఆర్‌టియులో చేరిన పలువురు ఉపాధ్యాయులు

ప్రజలకు దూరం..శుద్ధిజల కేంద్రం

ప్రజాశక్తి -ఖాజీపేట



మూతపడిన శుద్ధిజల కేంద్రం

ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం పెద్ద ఎత్తున పాటు పడుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ప్రయోజనం లేకుండా పోతుంది. ప్రజలకు సురక్షితమైన జలాన్ని అందించడానికి లక్షలాది రూపాయలు వెచ్చించి శుద్ధిజల కేంద్రాలను ఏర్పాటు చేసినా ప్రజల ఇబ్బందులు మాత్రం తీరడం లేదు. శుద్ధి జల కేంద్రాలు మున్నాళ్ళ ముచ్చటగా మారాయి. పంచాయతీల ఆధ్వర్యంలో శుద్ధిజల కేంద్రాలు ఏర్పాటు చేసినా నిర్వహణ భారం, పర్యవేక్షణ లేకపోవడం వల్ల పలు చోట్ల మూలకు చేరాయి. దీంతో ప్రయివేట్ వ్యక్తులు శుద్ధిజల కేంద్రాలను ఏర్పాటు చేసుకుని నీటి వ్యాపారాన్ని యాథేచ్ఛగా సాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధి జలం అందని కలగా మారాయి. మండలం పరిధిలోని పుల్లూరు పంచాయతీ రహమత్‌ఖాన్‌పల్లె సచివాలయం వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో శుద్ధి నీటి కేంద్రం ఏర్పాటు చేశారు. శుద్ధి నీటి కేంద్రం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుండేది. ప్రస్తుతం మూతపడి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం తోపాటు అధిక డబ్బులు పెట్టి శుద్ధి నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తపరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి శుద్ధి నీటి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

రాష్ట్ర స్థాయి విద్యా సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మైదుకూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు జరగబోవు రాష్ట్రస్థాయి విద్యాసదస్సును జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా సహ అధ్యక్షుడు వై. రవి కుమార్ కోరారు. శుక్రవారం వనిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా రాష్ట్రమంతటా స్వర్ణోత్సవాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా ా వివిధ జిల్లాలలో సమకాలీన అంశాలపై రాష్ట్రస్థాయి సదస్సులు నిర్వహించి ఉపాధ్యాయులను చైతన్య పరుస్తారని తెలిపారు. రాష్ట్ర పరిస్థితులను శ్వేత పత్రాల రూపంలో ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చిందని, వాటిలోని వాస్తవ విషయాలు సదస్సు ద్వారా తెలియజేస్తామన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించే సదస్సుకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెడ్ మాస్టర్ సుధాకర్ బాబు, యుటిఎఫ్ మండల నాయకులు అనీల్ కుమార్, వనమాల రాము, ఉపాధ్యాయులు మున్నీర్ అహ్మద్, విజయ కుమార్, గురివిరెడ్డి, నర్సింహమూర్తి, హుస్సేన్ పీరా, మారెళ్ల సురేష్, వెంకట రమణ, ముబారక్ ఆలీ, జబ్బార్ పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీ, రోడ్ సేఫ్టీ పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ, డ్రగ్ అడిక్షన్, యాంటీ ర్యాగింగ్, రోడ్ సేఫ్టీ అంశాల మీద అవగాహన కలిగి ఉండాలని ప్రొద్దుటూరు డిఎస్‌పి మురళీధరన్ అన్నారు. శుక్రవారం స్థానిక రూరల్ పరిధిలోని పశు వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ అమ్మాయిలు సైబర్ క్రైమ్ బారిన పడకుండా, ఇతర లైంగిక వేధింపులకు గురికాకుండా వాటి నుంచి ఎలా రక్షణ పొందాలో వివరించారు. జిల్లా సైబర్ సెల్ అధికారి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్‌ను ఉదాహరణలతో విద్యార్థులకు తెలియజేశారు. రూరల్ సిఐ రమణారెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకొని, ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఇందిర, డాక్టర్ జ్యోతి, డాక్టర్ పాండురంగారెడ్డి, డాక్టర్ గాయత్రి, రాజేష్ సుబ్బారెడ్డిపాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డిఎస్‌పి మురళీధరన్

వర్షం కోసం ఎదురుచూపు

- దోబూచులాడుతున్న మేఘాలు

- ఎండు ముఖం పట్టిన పత్తి



ఎండుదశకు చేరుకుంటున్న పత్తి పంట

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

వర్షం కోసం రైతన్నలు ఎదురుచూస్తున్నారు. ఆకాశం మాత్రం మేఘామృతంగా కన్పిస్తున్నారు. వర్షం మాత్రం కురవకపోవడంతో పత్తి ఎండు దశకు చేరుకుంటోంది. జూన్ మాసంలో వర్షాలు పడడంతో రైతులు పత్తి పంట సాగు చేశారు. తరువాత వర్షాలు రాకపోవడంతో పత్తి పంట ఎండు ముఖం పడుతుంది. నియోజకవర్గంలో 5వేల ఎకరాలలో పత్తిని సాగు చేశారు. ముఖ్యంగా వేముల, వేంపల్లి మండలాలలో అధిక శాతం, పులివెందుల తొండూరు, లింగాల, చక్రాయపేట మండలాలలో అక్కడక్కడ సాగు చేశారు. వర్షాలు రాక పోవడంతో పత్తి సాగుకు నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. గత నెలలో విత్తినప్పటి నుంచి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో పాటు రోహిణి కార్తిలో పంటలను సాగుస్తే దిగుబడులు అధికంగా వస్తాయని రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో పత్తి పంట నేలకే పరితమైంది. భూమిపైకి వచ్చిన మొలకలు వాడుతున్నాయి. వర్షం కురిస్తే తప్ప, లేకపోతే పంటను రేపో మాపో దున్నేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి జమ్మలమడుగు రూరల్ :పారిశుధ్య పనులను జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీ పరిధిలోని రామిరెడ్డి పల్లె మోటు, పెద్ద పసుపుల మోటు, బ్యాంక్ కాలనీలలో పారిశుధ్య పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాలువల నిర్మాణం పటిష్టంగా చేయాలన్నారు. చెత్త సేకరణలో అలసత్వం విడనాడలని సిబ్బందికి సూచించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు.

రక్తదానం ప్రాణాల్ని కాపాడుతుంది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రక్తదానం ప్రాణాన్ని కాపాడుతుందని డిఎస్‌పి మురళీధరన్ పేర్కొన్నారు. స్వచ్ఛంధ సేవా సంస్థలు, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త వారోత్సవాల్లో భాగంగా స్థానిక టిటిడి కల్యాణ మండపంలో శుక్రవారం వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల రక్తం సరైన సమయానికి అందక చాలామంది మృత్యువాత పడుతున్నారని వాపోయారు. వీటిని నివారణకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ మణికంఠ మాట్లాడుతూ వాతావరణ ప్రభావం వల్ల డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులొస్తున్నాయని, చాలామందికి రక్తం అవసరం పడుతుందని 18 ఏళ్ల నిండిన యువతి యువకులు రక్తదానం చేయాలని కోరారు. టిటిడి బోర్డు మాజీ సభ్యులు చిప్పగిరి వెంకటప్రసాద్ మాట్లాడుతూ కచ్చితంగా 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ అపోహలను పోగొట్టుకొని రక్తదానం చేస్తే ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు శూలం లక్ష్మీదేవి, ప్రసాద్, మదర్‌థెరిసా సేవా సమితి చైర్మన్ విజయ్ కుమార్, జెబివిఎస్ వ్యవస్థాపకుడు అశోక్, ఎస్‌సిటి. చైర్మన్ సురేంద్ర, నెల్సన్, రక్తదాతలు 30 మంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని రిపబ్లిక్ క్లబ్‌లో దేవగుడి శంకర్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నామని, సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. శిబిరంలో కేన్సర్, గుండె, బిపి, షుగర్, కీళ్ల, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వ్యాధులు, ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్న వారికి అనుభవం ఉన్న వైద్యనిపుణులతో చికిత్స శిబిరం నిర్వ హించబడుతుందని వారు తెలిపారు. వైద్య శిబిరంలో చికిత్స చేసుకొని అవసరమైన వారికి ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలందరూ చిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థి దశ నుండే పిల్లలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ప్రొద్దుటూరు డిఎస్‌పి మురళీధరన్ తెలిపారు. స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం జరిగిన వివిధ విభాగాల నియామక వేడుకలలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంకిత భావాన్ని అలాగే సిన్సియారిటీని ఎప్పుడైతే కలిగి ఉంటారో అప్పుడే అందరూ మెచ్చుకోదగ్గ మంచి పౌరుడిగా తయారవుతారని చెప్పారు. అది కేవలం పాఠశాల దశ నుండే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని చక్కగా విని వాటిని నిజ జీవితంలో ఆచరించినట్లయితే భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం విద్యార్థులను వివిధ భాగాలలో నాయకులుగా నియమించడం, వారిని భవిష్యత్తులో ఒక చక్కని పౌరునిగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపట్టడం ఎంతో ఆనంద దాయకమని అన్నారు. సిబిఐటి డైరెక్టర్ డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ముందుకు నడిపే శక్తి కేవలం విద్యార్థికి మాత్రమే ఉంటుం దన్నారు. విద్యార్థులు జవాన్ల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ శృతి, పాఠశాల డైరెక్టర్ వి.లోహిత్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బి రవీంద్ర , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత మహిళలు సమస్యను తెలియజేయాలి

ప్రజాశక్తి - మైదుకూరు

సమాజంలో మహిళలతో పాటు పురుషులు కూడా పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పోష్ యాక్టుపై ఉద్యోగులకు, విద్యా సంస్థల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. బాధ్యత మహిళలు సమస్యను కమిటీకి తెలపాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ మస్తాన్, సిడిపిఒ శ్రీదేవి, ఎంఇఒ, వైద్యాధికారి, సచివాలయ సిబ్బంది, విద్యా సంస్థల ప్రతినిధులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మలేరియా అధికారి నరసింహారెడ్డి

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-కలసపాడు

మండల వాసులకు సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరమని మండల మలేరియా, డెంగీ వ్యాధుల నియంత్రణ అధికారి నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సెయింట్ ఆంటోనిస్ ఇంగ్లీష మీడియ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మలేరియా, డెంగీ వ్యాధుల నియంత్రణ అధికారి మాట్లాడారు. దోమలలోని రకాలు, అవి కుట్టడం వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాంతులు, విరేచనాలు రాకుండా నివారణకు అవసరమైన చర్యలు తెలుసుకోవాలని సూచించారు. డాక్టర్ శైలజ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయేరియా, సీజనల్ వ్యాధుల నివారణకు 64 రకాల పరీక్షలు చేస్తారని చెప్పారు. దోమల ద్వారా చికెన్ గున్యా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ర్యాలీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్రా ప్రభావతి, సిహెచ్‌ఒ దుర్గా, ఎంపిహెచ్ ఇఒ ఖాదర్‌బాషా, ఎఎన్ఎం అరుణకుమారి, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎపిలో పెట్రోల్‌పై ఉన్న వ్యాట్‌ను తగ్గించాలి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పెట్రోలు, డీజిల్ ధరలు ఉన్నాయని, పెట్రోలుపై ఉన్న వ్యాట్‌ను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తగ్గించాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెట్రోల్, డీజల్ ధరలు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కంటే ఆంధ్ర ప్రదేశ్ లోనే ఎక్కువగా ఉండడం శోచనీయమని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు అధికం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్, అదనపు వ్యాట్, రోడ్డు సెస్సు అన్నారు. పెట్రోల్ మీద వ్యాట్ కర్ణాటకలో 25.92 శాతం, తమిళనాడులో 13 శాతం ఉండగా ఆంధ్ర ప్రదేశ్ లో 31 శాతం ఉందని చెప్పారు. డీజల్ మీద వ్యాట్ కర్ణాటకలో 14.34 శాతం, తమిళనాడులో 11 శాతం ఉండగా ఆంధ్ర ప్రదేశ్ లో 22.5 శాతం ఉందన్నారు. వ్యాట్ శాతం అధికంగా ఉండడమే కాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లీటర్ పెట్రోల్, డీజిల్ మీద రూ.4 అదనపు వ్యాట్, 1 రూపాయి రోడ్డు సెస్సు విధిస్తున్నట్లు చెప్పారు. ఈ మూడింటి కారణంగా పెట్రోల్, డీజల్ ధరలు పెరిగినట్లు చెప్పారు. లీటర్ పెట్రోల్ ఎపిలో కర్ణాటక కంటే రూ 10.43 పైసలు, తమిళనాడు కంటే రూ 9.60 పైసలు ఎక్కువ అన్నారు. లీటర్ డీజల్ మన రాష్ట్రంలో కర్ణాటక కంటే రూ 12, తమిళనాడు కంటే రూ 6 లు ఎక్కువ అన్నారు. పెట్రోల్, డీజల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న కారణంగా వాహనదారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తులసిరెడ్డి చెప్పారు. పెట్రోల్, డీజల్ మీద 5 శాతం వ్యాట్ తగ్గించాలని కోరారు. అలాగే అదనపు వ్యాట్‌ను రద్దు చేయాలని చెప్పారు. రోడ్డు సెస్సును ఉపసంహరించుకోవాలని కోరారు.

తక్షణం కెసి, తెలుగుగంగ కాల్వలకు నీరివ్వాలి

ప్రజాశక్తి -ఖాజీపేట

శ్రీశైలం జలాశయంలో 860 అడుగులు నీరు ఉండడంతో తక్షణమే కెసి, తెలుగుగంగ కాల్వలకు నీరివ్వాలని వైసిపి నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దుంపలగట్టులో తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెనాల్, తెలుగు గంగ జలాశయాలను నింపేందుకు వీలుగా వెలిగోడు జలాశయానికి డిమాండ్ చేశారు. శ్రీశైలం జలాశయంలో 841 అడుగులకు చేరగానే పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులటర్ ద్వారా నీటిని విడుదల చేసే వీలు ఉన్నందున, కెసి కెనాల్‌తో పాటు వెలిగోడు జలాశయానికి నీరు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వెలిగోడు జలాశయం డెడ్ స్టోరేజ్‌లో నీరు ఉన్నందున తక్షణ%ం వెలుగోడును నింపి తెలుగు గంగ జలాశయాలైన ఎస్సార్ 1,ఎస్సార్ 2 లతో పాటు బ్రహ్మం సాగర్ జలాశయాలను నింపాలని పేర్కొన్నారు. శ్రీశైలం నుంచి దిగువకు దాదాపు 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్న ప్రభుత్వం కెసి కెనాల్ కు, వెలిగోడుకు నీరు ఇవ్వక పోవడం దారుణమన్నారు. జూరాల, తుంగభద్ర జలాశయాలు పూర్తి స్థాయిలో నిండి ఉన్నందున ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి రెండు న్నర లక్షల క్యూసెక్కుల నీరు వస్తున్నందున కెసి కెనాల్, తెలుగు గంగ నీటి విడుదల కోసం పార్టీలకు అతీతంగా వైఎస్ఆర్ జిల్లా ప్రజా ప్రతినిధులు ,రైతు సంఘాలతో పాటు కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

నాకు న్యాయం చేయండి సారూ...!

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

తనకు న్యాయం చేయాలని బాధితురాలు అన్నదానం లత అధికారులను కోరారు. శుక్రవారం కొత్తపల్లి పంచాయతీ ఖాదర్‌బాధర్‌లో నివాసం ఉంటున్న బాధితురాలు స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తనకు 2005లో మురళీకృష్ణ అనే వ్యక్తితో వివాహం కాక కొన్ని కారణాలవల్ల వివాహ బంధం రద్ద యిందని పేర్కొన్నారు. 2020లో స్థానిక ఖాదర్‌బాధర్‌లో గ్రామ వాలంటీర్‌గా పనిచేస్తున్న గోపి కిషోర్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి తనను పెళ్లి చేసు కుంటానంటూ సహజీవనం చేశామన్నారు. 2021లో పెళ్లి చేసుకోమని అడిగి నందుకు తనను తీవ్రంగా కొట్టి చంపడానికి ప్రయత్నించాడని వాపోయారు. శరీర భాగాలలోని కళ్ళు, పల్లు, తలలో తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ఆపరేషన్లు చేశారని, తనకు మరో మూడు ఆపరేషన్లు చేయా లని వైద్యులు చెప్పారని పేర్కొన్నారు. సదరు వాలంటీర్ తన దగ్గర తీసుకున్న డబ్బులు రూ. 4.80 లక్షలు తిరిగి ఇస్తే తను శస్త్ర చికిత్స చేయించు కుంటానని వేడుకోగా, వాలంటీర్ నిరాకరించాడని గతి లేని పరిస్థితులలో తాను రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐకు ఫిర్యాదు చేశానని చెప్పారు. తనకు న్యాయం జరగని పక్షంలో ఆత్మహత్య కైనా సిద్ధమని పేర్కొన్నారు.